
సాక్షి
పల్నాడు
మంగళవారం । 26 । డిసెంబర్ । 2023



మహంకాళి ఆలయానికి విరాళం

తాడేపల్లిరూరల్: కేఆర్ కొండూరులోని మహంకాళీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విజయవాడకు చెందిన కె.చందుకృష్ణ, కల్యాణి దంపతులు రూ.1,00,116 అందజేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: సాగర్ నీటిమట్టం సోమవారం 522.80 అడుగుల వద్ద ఉంది. జల విద్యుత్ కేంద్రానికి 23,569, ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది.

ఉత్తమ మ్యూజిక్ ఆర్టిస్ట్‌గా రాజేశ్వరి



సత్తెనపల్లి: ఉత్తమ మ్యూజిక్ ఆర్టిస్ట్‌గా మండలంలోని నందిగామకు చెందిన ఆళ్ల రాజేశ్వరి ఎంపికైంది. వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బంగారు నంది అవార్డు ప్రదానం చేశారు.

ఏసుక్రీస్తు జననం.. జగమంతా సంబరం



సాగర్‌మాత దేవాలయంలో సందేశమిస్తున్న విచారణ గురువులు జోసఫ్ బాలసాగర్

లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజలు సోమవారం సంబరంగా జరుపుకున్నారు. విద్యుత్ దీపాలతో అలంకరించిన చర్చిలు ప్రభువుకు ఘనస్వాగతం పలికాయి. మానవాళి రక్షణకు అవతరించిన ఏసుక్రీస్తును భక్తితో కొలిచారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి చర్చిల్లో ఫాదర్లు బైబిల్ సందేశమిచ్చారు. ప్రభు జననం ఘట్టాలను ఏర్పాటు చేశారు. భక్తులు కొవ్వొత్తులు వెలిగించి క్రీస్తు నామాన్ని స్మరించారు.

–సాక్షి నెట్‌వర్క్



చిలకలూరిపేట భావనరుషినగర్‌లోని తండ్రి సన్నిధి చర్చిలో ప్రార్థనలకు హాజరైన విశ్వాసులు

న్యూస్‌రీల్

అమరేశ్వరునికి అన్నాభిషేకం రేపు



అమరావతి: స్థానిక శ్రీబాల చాముండికా సమేత అమరేశ్వరునికి బుధవారం వేకువజామున మహన్యాసపూర్వక ఏకాదశరుద్ర అన్నాభిషేకాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వేమూరి గోపినాథశర్మ సోమవారం తెలిపారు. ధనుర్మాసంలో అమరేశ్వరునికి అత్యంత ప్రీతిపాత్రమైన స్వామి జన్మనక్షత్రమైన ఆరుద్రనక్షత్రం సందర్భంగా దాతల సహకారంతో అభిషేకం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉచిత శిక్షణకు 28లోపు పేర్లు నమోదు చేసుకోండి

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో చేబ్రోలులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్‌లో ఉచిత శిక్షణకు నిరుద్యోగ యువత ఈనెల 28లోపు పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్కిల్ హబ్‌లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ కల్పించి, జిల్లాలోని వివిధ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఇంటర్, ఆపైన విద్యార్హత కలిగిన యువతీ, యువకులు ఈనెల 28లోపు స్కిల్ హబ్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు 96665 45975 నంబర్లో సంప్రదించాలని సూచించారు.

మెట్రో క్రికెట్ క్లబ్ విజయం

తాడేపల్లిరూరల్: ప్రెసిడెంట్ కప్ అండర్–14 ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో మెట్రో క్రికెట్ క్లబ్ విజయం సాధించింది. మంగళగిరి పట్టణ పరిధిలోని అమరావతి టౌన్‌షిప్‌లోని ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన ఫైనల్స్‌లో మెట్రో క్రికెట్ క్లబ్, విజయనగరం క్రికెట్ క్లబ్ జట్లు ఢీకొన్నాయి. విజయనగరం జట్టు 10 వికెట్లు కోల్పోయి 87 పరుగులు చేయగా, మెట్రో జట్టు 40 ఓవర్లకు గాను 5 వికెట్లు కోల్పోయి 241 పరుగులు చేసి విజేతగా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా కె.గౌతమ్ ఆర్య(మెట్రో క్రికెట్ క్లబ్) ఎంపికయ్యాడు. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా వెల్‌కమ్ క్రికెట్ క్లబ్‌కు చెందిన బి.ఆకర్ష్, నెల్లూరు యునైటెడ్ క్రికెట్ క్లబ్‌కు చెందిన బి.నేత్రానంద బెస్ట్ బౌలర్‌గా నిలవగా, బెస్ట్ కీపర్‌గా కె.సాయేష్(విజయనగరం క్రికెట్ క్లబ్), బెస్ట్ ఫీల్డర్‌గా కె.భాను శ్రీహర్ష(మెట్రో క్రికెట్ క్లబ్) ఎన్నిక కాగా, బెస్ట్ ఆల్ రౌండ్‌గా జె. సాయిరామ్‌చరణ్‌రాజు(బీమ్‌షర్ట్స్ క్రికెట్‌క్లబ్) నిలిచాడు.

సమగ్రశిక్షలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

గుంటూరు ఎడ్యుకేషన్: సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎంవో), ఎంఐఎస్ ప్లానింగ్ కో–ఆర్డినేటర్ పోస్టులను డెప్యూటేషన్‌పై భర్తీ చేసేందుకు అర్హులైన ఉపాధ్యాయులు బుధవారం లోపు దరఖాస్తు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తూ, గత నెల 30 నాటికి 50 ఏళ్లలోపు వయస్సు కలిగిన గ్రేడ్–2 గెజిటెడ్ హెచ్ఎంలతోపాటు ఎంఈఓల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. విద్యార్హతలతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను సంబంధిత డ్రాయింగ్ అధికారి ధ్రువీకరణతో గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోని సమగ్రశిక్ష విభాగంలో అందజేయాలని సూచించారు. ఇతర వివరాలకు సమగ్రశిక్ష గుంటూరు.బ్లాగ్‌స్పాట్.కామ్ వెబ్‌సైట్ సందర్శించాలని తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి సోమవారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. హైదరాబాద్‌కు చెందిన వేమిరెడ్డి తిరుమలరెడ్డి కుటుంబం అమ్మవారిని దర్శించుకుని నిత్యాన్నదానానికి రూ.1,01,116 విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్ డీడీ కాలనీకి చెందిన డి.నాగమణి, ర్యాన్ నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించగా, వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

పల్లెకు ఆడుదాం ఆంధ్రా సందడి

- గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం
- నేటి నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 10 వరకు పోటీలు
- సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్‌లో 27,002 మంది రిజిస్ట్రేషన్



ధూళిపాళ్లలో ర్యాలీ చేస్తున్న అధికారులు, క్రీడాకారులు(ఫైల్)

సత్తెనపల్లి: గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, పోటీతత్వాన్ని పెంపొందించే దిశగా ప్రణాళిక రూపొందించింది. క్రీడాకారులను ప్రోత్స హించడమే లక్ష్యంగా 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సంక్రాంతికి 20 రోజుల ముందే ఈ పోటీలు ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 10వ తేదీ వరకు నిర్వహిస్తారు. వీటిని ప్రతి సచివాలయ పరిధిలో నిర్వ హించేందుకు సన్నద్ధమైంది. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ పోటీలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు.

పోటీలు ఇలా..

గ్రామ సచివాలయం స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్టు, క్రీడాకారులు అనంతరం మండల స్థాయిలో పోటీల్లో పాల్గొంటారు. అక్కడ సత్తా చాటితే నియోజకవర్గ స్థాయికి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయికి వెళ్తారు. ఒక్కో క్రీడకు ఇద్దరు పురుషులు, రెండు మహిళా జట్లు పాల్గొంటాయి. సచివాలయ పరిధిలో పోటీలు నిర్వహించాలంటే 228 మంది క్రీడాకారులు ఉండాలి. అందుకు అనుగుణంగా క్రీడాకారుల ఎంపికకు కసరత్తు జరిగింది. ప్రతి సచివాలయ పరిధిలో ఐదు రోజులు, మండల స్థాయిలో 12 రోజులు, నియోజకవర్గ స్థాయిలో ఐదు రోజుల పాటు పోటీలు నిర్వహించనున్నారు. ఏడు రోజుల పాటు జిల్లా, ఐదు రోజుల పాటు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయి.

15 ఏళ్లు పైబడిన వారు అర్హులు ...

క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు 15 ఏళ్ల వయసు దాటిన బాల బాలికలకు అవకాశం కల్పించారు. వారితో పాటు మహిళలు, పురుషులు పోటీల్లో పాల్గొనే వెసులు బాటు కల్పించారు. అందుకు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించారు. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల వ్యాప్తంగా 27,002 మంది క్రీడాకారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయ క్రీడలకు అవసరమైన సామగ్రి పంపిణీ చేశారు.

పల్నాడు జిల్లా ఎడ్ల సత్తా

రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో ప్రథమస్థానం కైవసం



లక్ష్యం దిశగా దూసుకెళ్తున్న ఎడ్ల జత

పెద్దారవీడు(ప్రకాశం జిల్లా): పల్నాడు జిల్లా ఎడ్లు సత్తా చాటాయి. పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు గ్రామ సమీపంలోని శ్రీకాశీనాయన ఆరాధన మహోత్సవాల సందర్భంగా సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పాలపండ్ల ఎడ్ల పోటీల్లో మొదటి స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా 88 తాళ్లూరు, పాకాలపాడు గ్రామానికి చెందిన రాయపాటి విశ్వేశ్వరరావు, కంచేటి శివ సంయుక్త ఎడ్ల జత 2,702 అడుగుల దూరం బండ లాగి మొదటి స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం మతకమల్ల గ్రామానికి చెందిన మాంద్రు మల్లయ్య బ్రదర్స్ ఎడ్లజత 2,600 అడుగులు లాగి రెండో స్థానంలో, గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరు గ్రామానికి చెందిన పోతిన లక్షిత్‌చౌదరి ఎడ్ల జత 2,574 అడుగులు లాగి మూడో స్థానంలో నిలిచాయి. బాపట్ల జిల్లా మార్టూరు పట్టణానికి చెందిన గౌతుకట్ల వెంకటకృష్ణ ఎడ్లజత 2,559 అడుగులు లాగి నాలుగో స్థానంలో, గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్యచౌదరి ఎడ్ల జత 2,518 అడుగులు లాగి ఐదో స్థానంలో నిలిచాయి. మొదటి బహుమతిగా మార్కాపురం సీఎంఆర్ షాపింగ్‌మాల్ వారు రూ.25,116, రెండో బహుమతిగా గొల్మారి లక్ష్మీరెడ్డి, బట్టగిరి సుబ్బారెడ్డి, కొటపాటి కలిసి రూ.20,116, మూడో బహుమతిగా మార్కాపురం లోచన కంటి, దంత వైద్యశాల యజమానులైన డాక్టర్లు ఫణీంద్రారెడ్డి, శ్వేత రూ.15,116, నాలుగో బహుమతిగా దరిమడుగు గ్రామానికి చెందిన జవ్వాజి కృష్ణారెడ్డి రూ.10,116, ఐదో బహుమతిగా జవ్వాజి లోకనాథరెడ్డి రూ.5,116 నగదును విజేతలకు అందజేశారు. యాంకర్ వెంకటరామిరెడ్డి, న్యాయనిర్ణేతలుగా గొట్టం సూర్యనారాయణరెడ్డి, గుంటక పాపిరెడ్డి, గుంటక సుబ్బారెడ్డి వ్యవహరించారు. మంగళవారం సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

- సీఎం పర్యటనకు గుంటూరు ముస్తాబు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గుంటూరు లయోలా పబ్లిక్ స్కూల్‌లో ఆడుదాం ఆంధ్రా పోటీలను సీఎం మంగళవారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఏర్పాట్లను సోమవారం సీఎం ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. –సాక్షి ఫొటోగ్రాఫర్, గుంటూరు

నేడు కోటప్పకొండలో ఆరుద్రోత్సవం

- త్రికోటేశ్వరునికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం
- కోటయ్య మాలధారులకు జ్యోతిదర్శనం
- తరలిరానున్న వేలాదిమంది భక్తులు
- విస్తృత ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



కోటప్పకొండ ఆలయం

నరసరావుపేటరూరల్: ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వర స్వామి దేవస్థానం ఆరుద్రోత్సవానికి ముస్తాబైంది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే తిరునాళ్ల తరువాత ఆలయంలో నిర్వహించే అతిపెద్ద కార్యక్రమం ఆరుద్రోత్సవం. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు ఆరుద్రోత్సవంలో పాల్గొంటారు. దీంతో పాటు కోటయ్య మాలధారులు కొండకు చేరుకుని మాలవిరమణ చేపడతారు. ఇందుకోసం ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి స్వామి వారికి విశేష అభిషేకాలు ప్రారంభమవుతాయి. ఇందుకోసం రాత్రి నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

మహారుద్రాభిషేకం

ఆరుద్రోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వారికి మహారుద్రాభిషేకాన్ని విశేషంగా నిర్వహించనున్నారు. ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనే, పంచాదార, సుగంధ ద్రవ్యాలు, విభూది, గంధం, కుంకుమ, తైలం, అన్నాభిషేకం నిర్వహించిన అనంతరం స్వామివారికి విశేష అలంకరణలు చేయనున్నారు. అర్ధరాత్రి 12గంటల నుంచి ప్రారంభమయ్యే అభిషేకాలు తెల్లవారుజాము వరకు కొనసాగుతాయి. ఆలయ యాగశాలలో బుధవారం ఉదయం 8 గంటలకు రుద్రహోమం జరుగనుంది.

మాలధారులకు ప్రత్యేక ఏర్పాట్లు

కోటయ్య మాల దీక్ష చేపట్టిన భక్తులు ఆరుద్రోత్సవం రోజున కోటప్పకొండకు చేరుకుంటారు. నరసరావుపేటతో చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి మాలధారులు కొండకు వస్తారు. లింగంగుంట్ల కాలనీ శివాలయం నుంచి భక్త బృందం కాలినడకన కొండకు చేరుకుని ఇరుముడులు స్వామివారికి సమర్పించి మాల విరమణ చేస్తారు. మాలధారుల కోసం ఆలయం వెనుక ఉన్న అభిషేక మండపంలో ఏర్పాట్లు చేశారు. అలాగే మాలధారులకు జ్యోతి దర్శనం ఏర్పాటు చేశారు.

భక్తులకు అన్నదానం

ఆరుద్రోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు అన్నప్రసాదాలు ఏర్పాటుచేశారు. పట్టణానికి చెందిన తాళ్ల వెంకటకోటిరెడ్డి, శీలం జయరామిరెడ్డి, అల్లు రమేష్‌లు ప్రతి ఏడాదీ భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. స్వామి వారి అభిషేకాలను భక్తులు అందరూ తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు.

అభిషేకాలు తిలకించేందుకు ఏర్పాట్లు

స్వామి వారికి నిర్వహించే మహారుద్రాభిషేకం అభిషేకాలను దాతలతోపాటు భక్తులు అందరూ తిలకించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మాలధారులకు పాతకోటయ్య ఆలయం వద్ద నుంచి జ్యోతిదర్శనం కల్పిస్తాం. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశాం. అలాగే భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేస్తాం.

–జి.శ్రీనివాసరెడ్డి, ఆలయ ఈఓ

పరీక్షల జ్వరానికి చర్చా మాత్ర!

- 6 నుంచి 12 క్లాస్ విద్యార్థులకు 'పరీక్షా పే చర్చ'లో పాల్గొనే చాన్స్
- ప్రధాని నరేంద్ర మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకూ కూడా అవకాశం
- ఆన్‌లైన్‌లో నమోదుకు జనవరి 12 తుది గడువు



పరీక్షా పే చర్చ బ్రోచర్

సత్తెనపల్లి: ప్రధానమంత్రి తో నేరుగా మాట్లాడాలనుకుంటున్నారా .. అయితే ఆ అవకాశం ఇప్పుడు మీ చేతుల్లోనే ఉంది. మీరు చేయాల్సిందల్లా ప్రధానమంత్రి 'పరీక్ష పే చర్చ' యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు కావాల్సి ఉంది. ఏటా పరీక్షలు ముందు 'పరీక్షా పే చర్చ' కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పరీక్షా పే చర్చ' ఇప్పటికే 6వ ఎడిషన్ కార్యక్రమాన్ని పూర్తి చేస్తుకుంది. ఇప్పుడు 7వ ఎడిషన్ నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేరుగా సంభాషించనున్నారు. పరీక్షలను సమర్థంగా, ఒత్తిడి లేకుండా ఎదుర్కోవడం, చిరునవ్వుతో ప్రశ్నలకు సమాధానాలు రాసేలా ప్రోత్సహించనున్నారు. విద్యార్థులకు పరీక్షల పై భయాన్ని తొలగించేందుకు ప్రధానంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో నమోదుకు జనవరి 12 తుది గడువు ...

పరీక్షల సీజన్ త్వరలో ప్రారంభం కానుంది. విద్యార్థులు పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలి... ఎదుర్కొనే సవాళ్లు ఏమిటి? వాటిని ఎలా అధిగమించాలి? వారి ఆకాంక్షలు ఏమిటి? వాటిని చేరుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలు ఏమిటి? పరీక్షల సమయంలో ప్రశాంతంగా ఎలా ఉండాలి? ఇలా పలు అంశాలపై 'పరీక్షాపై చర్చ' కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమంలో పాల్గొనేందుకు 6 నుంచి 12 తరగతులు చదివే విద్యార్థులు అర్హులు. 'పరీక్షాపే చర్చ' మొదటి ఎడిషన్ 2018 ఫిబ్రవరి 16న ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రశ్నను ప్రధానమంత్రిని నేరుగా అడగవచ్చు. ప్రశ్న గరిష్ఠంగా 500 అక్షరాల లోపు ఉండాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా 'పరీక్షాపే చర్చ'లో పాల్గొనవచ్చు. వారి ఎంట్రీలను కూడా ఆన్‌లైన్‌లో పంపే అవకాశం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కల్పించింది.

విజేతలుగా నిలిస్తే...

'పరీక్షాపే చర్చ' కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారు నేరుగా ప్రధానమంత్రిని కలుసుకునే అవకాశం ఉంటుంది. ప్రతి విజేతకు కిట్, ప్రశంసా పత్రాన్ని అందజేయనున్నారు. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి ఆటోగ్రాఫ్, ఫొటోతో కూడిన డిజిటల్ సావనీర్‌ను పొందే అవకాశం ఉంది.

చర్చించే అంశాలు(విద్యార్థులకు)

మీ స్వాతంత్ర్య సమరయోధులను తెలుసుకోండి. మన సంస్కృతి మన గర్వం. నా పుస్తకం నా ప్రేరణ. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడండి. నా జీవితం, నా ఆరోగ్యం. నా స్టార్టప్ కల. ఎస్‌టీఈఎం విద్యా/ హద్దులు లేని విద్య. పాఠశాలల్లో నేర్చుకోవడానికి బొమ్మలు, ఆటలు.

ఉపాధ్యాయుల కోసం

మన వారసత్వం. అభ్యాస పర్యావరణాన్ని ప్రారంభించడం. నైపుణ్యం కోసం విద్య. తక్కువ కరిక్యులమ్ లోడ్, పరీక్షలకు భయం లేని వాతావరణం. భవిష్యత్ విద్యా సవాళ్లు.


తల్లిదండ్రుల కోసం

నా బిడ్డ, నా గురువు. వయోజన విద్య– ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులను చేయడం. కలిసి నేర్చుకోవడం, పెరగడం.

లాగిన్ అవ్వాలి ఇలా...

విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు htpps://innovateindia.mygov.in/ లింక్‌ను క్లిక్ చేసి, మొబైల్ నెంబర్ లేదా జీ మెయిల్ ఖాతాను పూర్తి చేయాలి. ఓటీపీతో లాగిన్ అయి క్లిక్ చేయాలి. ఓటీపీ రాగానే మళ్లీ లాగిన్ చేయాలి. విద్యార్థులు/ ఉపాధ్యాయులు/ తల్లిదండ్రులు ప్రాథమిక సమాచారం వివరాలను పూర్తి చేయాలి. కార్యాచరణ వివరాలను పూర్తి చేసిన తర్వాత థీమ్‌ను ఎంచుకొని 1,500 అక్షరాల లోపు వివరించాలి. 'పరీక్షాపే చర్చ' కార్యక్రమం నిర్వహణకు జిల్లా స్థాయిలో సైన్స్ అధికారులు జిల్లా కో ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తారు. 'పరీక్షాపే చర్చ'లో ఎంపికైన సుమారు 2,050 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు విద్యా మంత్రిత్వ శాఖ పీపీసీ కిట్‌లను బహుమతిగా అందజేయనున్నారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



'పరీక్షాపే చర్చ' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. విద్యార్థులకు ఇది చక్కని అవకాశం. ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి. జాతీయస్థాయిలో జిల్లాకు గుర్తింపు తీసుకురావాలి.

–ఏపీ మధుకుమార్, జిల్లా సైన్స్ అధికారి, పల్నాడు

దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్తులు



క్యూలైన్‌లో అయ్యప్ప భక్తులతో రద్దీ గురించి అడిగి తెలుసుకుంటున్న ఈఓ రామారావు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ దర్శనానికి సోమవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే క్యూలైన్లు కిటకిటలాడాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక నుంచి భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకరీతిగా రద్దీ కొనసాగడంతో ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు ఆలయంలోని ఆశీర్వచన మండపం వద్ద గేట్లకు తాళాలు వేసి ప్రతి ఒక్కరినీ క్యూలైన్లలోనే అమ్మవారి దర్శనానికి అనుమతించాలని ఆదేశాలు జారీ చేశారు.

ప్రత్యేక ఏర్పాట్లు

ఘాట్‌రోడ్డు, మహా మండపం లిఫ్టు, మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకున్న భక్తులు రూ.500, రూ.300, రూ.100 టికెట్ల క్యూలైన్లతో పాటు సర్వ దర్శనం క్యూలైన్‌లో అమ్మవారిని దర్శించుకున్నారు. కొండపైకి చేరుకున్న భక్తులు క్యూలైన్‌లో బారులు తీరి ఉండటంతో ఈఓ రామారావు స్కానింగ్ పాయింట్, టికెట్ కౌంటర్ల వద్ద తనిఖీలు నిర్వహించారు. క్యూలైన్‌లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. మరో వైపు అమ్మవారి ప్రధాన ఆలయం వద్ద చైర్మన్ కర్నాటి రాంబాబుతో పాటు పాలక మండలి సభ్యులు క్యూలైన్లను పర్యవేక్షించారు.

న్యాయవాది ఆత్మహత్య



సుధీర్ (ఫైల్)

చిలకలూరిపేట టౌన్: ఆర్థిక ఇబ్బందులతో న్యాయవాది ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వెలుగు చూసింది. అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాదెండ్ల మండలం గణపవరానికి చెందిన కొమ్మువరపు సుధీర్ కుమార్ (47) న్యాయవాదిగా పనిచేస్తూ, ఇతర వ్యాపారాలు కూడా చేసేవారు. ఈ క్రమంలో ఈ నెల 22న హైదరాబాద్ వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుమారుడు పట్టణంలోని కళామందిర్ సెంటర్, పాత యూనియన్ బ్యాంకు కింద ఉన్న ఆఫీసును పరిశీలించారు. లోపలి నుంచి దుర్వాసన రావడం, తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి పగల గొట్టారు. ఆఫీసులోని సీలింగ్ ఇనప రాడ్‌కు తాడుతో ఉరి వేసికొని సుధీర్ కుమార్ మృతి చెంది ఉన్నారు. మృతుడి భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీస్తు జననం లోకానికి శుభకరం

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: క్రీస్తు జననం.. లోకానికి శుభకరం అని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. మానవాళిపై అపారమైన ప్రేమ, అనంతమైన కరుణ, ఎనలేని దయాగుణాన్ని కనపర్చిన లోక రక్షకుడు యేసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్‌ను క్రైస్తవులు సోమవారం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మంత్రి విడదల రజిని పట్టణంలోని భావనారుషినగర్ తండ్రి సన్నిధి చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సర్వమానవాళి క్రీస్తు చూపిన సన్మార్గంలో నడచినప్పుడే సమాజంలో శాంతి, ప్రేమ వర్ధిల్లుతాయని చెప్పారు. ప్రభువును ఆరాధించి, మహిమ పరిచి, ఘన పరచుటయే నిజమైన క్రిస్మస్ అని తెలిపారు. క్రీస్తు సందేశం ప్రకారం సంఘజీవులంతా కలసిమెలసి ఉండాలని ఆమె సూచించారు. మనస్పర్థలు, స్వార్థం, ఆగ్రహం, ఆవేశం వంటి లక్షణాల్ని వదలివేయాలని చెప్పారు. ప్రజలంతా ఒకరినొకరు ప్రేమించుకుంటూ శాంతి స్వభావులుగా ఉండాలని పేర్కొన్నారు. ఇదే క్రీస్తు సందేశమని వివరించారు. పాస్టర్ బ్రదర్ షాలేమురాజు ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి రజిని

క్రిస్మస్ ప్రార్థనలలో ఎమ్మెల్సీ సునీత

చీరాల: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత పట్టణంలోని పలు చర్చిలలో జరిగిన క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. మనకు ఉన్నదానిలో పేదలకు దానం చేయడమే క్రీస్తుకు మనమిచ్చే కానుకని పేర్కొన్నారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ నాయకులు పోతుల సురేష్ ఉన్నారు.

నగర పాలక సంస్థ, గుంటూరు
బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం. 2276/2012/ఎ2-I తేది. 23-12-2023

1. గుంటూరు నగరపాల సంస్థ యాజమాన్యమునకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌ల నందలి ఈ క్రింది తెలిపిన షాపులకు సంబంధించి జి.ఓ.ఎం.ఎస్.నెం.56 ది.05-02-2011 ప్రకారము 3 సంవత్సరములకు నెల అద్దె పై బహిరంగ వేలము నిర్వహించి లీజుకు యిచ్చుటకు ది.04-01-2024న ఉదయం 11.00 గం॥లకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరము కాంపౌండ్ నందు కమీషనరు గారిచే గాని, వారు అనుమతించిన వారితో గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

బహిరంగ వేలములో నెల అద్దెపై హెచ్చు పాటదారులకు మాత్రమే 2023-24 సంవత్సరము గజెట్ నిబంధనల ననుసరించి షాపులను లీజుకు కేటాయించబడును.

క్ర. నెం.	కాంప్లెక్స్ పేరు	కేటగిరి	షాపు నెం.	నెల అద్దె రూ.	ధరావత్తు మొత్తము (రూ.)	సాల్వెన్సీ/ సెక్యూరిటీ డిపాజిట్టు(రూ.)	కౌలు కాలము
1	నాజ్ సెంటర్ షాపింగ్ కాంప్లెక్స్	O.C	1800003	22.247	66,800	1,33,600	ఉత్తర్వులు జారీచేయు తేదీ నుండి 3సంవత్సరములు వరకు
2	శ్రీనాదపీఠం షాపింగ్ కాంప్లెక్స్ రాజాగారితోట	O.C	2300001	9038	27,200	54,400	
3		O.C	2300002	9038	27,200	54,400	
4		O.C	2300003	9038	27,200	54,400	
5	యల్.యల్.ఆర్ షాపింగ్ కాంప్లెక్స్	S.C	7700004	3337	10,100	20,200	
6		S.C	7700009	3337	10,100	20,200	

2023-24 సంవత్సరమునకు సంబంధించి గెజిట్‌లోని నిబంధనల ప్రకారము నెల అద్దె పై బహిరంగ వేలము నిర్వహించిన షాపులకు హెచ్చు పాట దారులు 12 నెలల అద్దెను నాన్ రిఫండబుల్ గుడ్ విల్ క్రింద 7 దినములలోపు చెల్లించవలెను.

2. గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలోని ఆడవి తక్కెళ్ళపాడు నందలి నగరపాలక సంస్థకు చెందిన నూతనముగా నిర్మించిన IHSDP షాపింగ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందలి ఈ క్రింది తెలిపిన 4 షాపులకు జి.ఓ.ఎం.ఎస్.నెం.21 ది.18-01-2013 ప్రకారము 5 సంవత్సరములకు గుడ్ విల్ పద్ధతిపై బహిరంగ వేలము నిర్వహించి లీజుకు యిచ్చుటకు ది.4-01-2024న ఉదయం గం॥ 11.00 లకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరము కాంపౌండ్ నందు బహిరంగ వేలము నిర్వహించబడును.

క్ర. నెం.	కేటగిరి	షాపు నెం.	షాపునకు నెలకు అద్దె రూ.	గుడ్ విల్ రూ.	ధరావత్తు మొత్తము (రూ)	సాల్వెన్సీ/ సెక్యూరిటీ డిపాజిట్టు(రూ)	కౌలు కాలము
1	బి.సి (నాయి బ్రాహ్మణ మరియు వాషర్‌మెన్) కో-ఆపరేటివ్ సొసైటీ	7 (FF)	రూ.723/- (613/- +18% GST 110/-)	2,36,000/-	4500/-	9,000/-	ఉత్తర్వులు జారీచేయు తేదీ నుండి 5 సంవత్సరములు వరకు
2	జనరల్	8.9 (FF)	రూ.1,446/- (1,225/- +18% GST 221/-)	2,36,000/-	9000/-	18,000/-	
3	యస్.సి.	10 (FF)	రూ.723/- (613/ +18% GST 110/)	2,36,000/-	4500/-	9,000/-	

గుడ్ విల్ పద్ధతి పై బహిరంగ వేలము నిర్వహించిన షాపులకు హెచ్చు పాటదారులు 7 దినములలోపు హెచ్చు పాట మొత్తమును చెల్లించవలెను.

లీజుదారుడు/ గుత్తదారుడు వేలం మొత్తం పై అమల్లో ఉన్న జి.యస్.టి. 18% ట్యాక్సును అదనముగా చెల్లించవలెను. ఇతర వివరముల కొరకు నగర పాలక సంస్థ, రెవిన్యూ విభాగము నందలి ఎ2-1 గుమస్తాను సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కమీషనరు, గుంటూరు నగరపాలక సంస్థ

ప్రపంచానికి ఏసుక్రీస్తు శాంతిదూత

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- సత్తెనపల్లిలో ఘనంగా కమ్యూనిటీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు
- క్రికెట్ పోటీల్లోని విజేతలకు బహుమతుల ప్రదానం
- వృద్ధులు, పేదలకు దుప్పట్లు, చీరలు పంపిణీ, అన్నదానం



అంబేద్కర్‌నగర్‌లో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, నాయకులు

సత్తెనపల్లి: ప్రపంచ మానవాళికి క్రీస్తు బోధించిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సూచించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని 31వ వార్డు అంబేద్కర్ నగర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబూరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీస్తు జన్మదినం లోకానికి శుభదినమని తెలిపారు. పాపంతో నిండి ఉన్న సమాజంలో ప్రజల్ని మార్పు దిశగా పయనింప చేయడానికి దేవుని బిడ్డగా యేసు ప్రభువు జన్మించారన్నారు. తన రక్తంతో పాప పరిహారం చేసిన గొప్ప శాంతి దూతని పేర్కొన్నారు. సమాజంలో సోదర భావాన్ని పెంపొందించుకొని, ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయపడుతూ సమ సమాజాన్ని స్థాపించాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. మానవత్వాన్ని దైవంతో సమానంగా చూడాలని తెలిపారు. మతం అనేది ప్రతి మనిషి జీవన విధానమని పేర్కొన్నారు. ఏసుప్రభు జన్మదిన సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించేలా ప్రభువు చల్లని దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని మంత్రి రాంబాబు ఆకాంక్షించారు. పేదలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా ఆశీస్సులు అందించాలని కోరారు. నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఏసు క్రీస్తు సందేశం ఆదర్శప్రాయమని తెలిపారు. క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని పేర్కొన్నారు. గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ మాట్లాడుతూ పాపుల రక్షణ కోసం భూవికి అరుదెంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయమని సూచించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ నాయకుడు పక్కాల సూరిబాబు, క్రోసూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, వైఎస్ఆర్ సీపీ నాయకులు కొర్లకుంట వెంకటేశ్వర్లు, కొత్తా రామకృష్ణ, వరికల్లు కోటేశ్వరరావు, కాటుమాల డేవిడ్, వెలుగూరి శరత్ బాబు, న్యాయవాది తురిమెళ్ల రాజ్‌కుమార్, సామాజిక సేవకుడు గంజి వీరాస్వామి పాల్గొన్నారు. ముందుగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. సంఘ పెద్ద అకుల్ ప్రార్థన చేశారు. వృద్ధులకు దుప్పట్లు, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. క్రికెట్ పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వికలాంగుడికి ఆర్థిక సాయం అందించారు. వైఎస్ఆర్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన వెలుగూరి శరత్‌బాబును సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌ రమావత్ కోటేశ్వరరావు నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్లం విజయభాస్కరరెడ్డి, జూపల్లి పాల్, పార్టీ నాయకులు తోట లక్ష్మీనారాయణ, హుస్సేన్ సా మేస్త్రీ, మాణిక్యరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటేశ్వర్లు, షేక్ గని, ఆకుల హనుమంతురావు, పిల్లకతువుల నాగేశ్వరరావు, జడా ప్రసాద్, పల్లె గాబ్రియేలు, ఏకుల మత్తయ్య, కాటుమాల ప్రభాకర్, ధర్మేచి అచ్చయ్య, రమా, ఉల్లంఘుల ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.

రాష్ట్ర ఖోఖో బాలుర జట్టు శిక్షణ పూర్తి

జే.పంగులూరు: రాష్ట్ర ఖోఖో అండర్-18 బాలుర జట్టు శిక్షణ సోమవారం ముగిసింది. పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో క్రీడా ప్రాంగణంలో ఎస్ఆర్ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుంచి 24వ తేదీ వరకు అండర్-18 విభాగంలో రాష్ట్ర బాలుర జట్టుకు శిక్షణ ఇచ్చారు. సోమవారం రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడకు బదలాయించబడినది. అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా 11.01.2024 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది, రిజర్వుధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) M/s. పరమేశ్వర ఏజెన్సీస్, యజమాని: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. (ఋణగ్రహీత). 2) తనఖాదారు: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. (ఋణగ్రహీత). 3) శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ (మరణించినారు), భర్త: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరఫున చట్టబద్ధవారసులు: శ్రీ కంభంపాటి రవిచంద్ర, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.F2, 1వ అంతస్తు, కృష్ణ రెసిడెన్సీ, 4/1, విద్యానగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరఫున చట్టబద్ధవారసులు: శ్రీ కె.జవహర్‌బాబు, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరఫున చట్టబద్ధవారసులు: శ్రీమతి యస్.బిందు, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. 4) శ్రీ కంభంపాటి రవిచంద్ర, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.F2, 1వ అంతస్తు, కృష్ణ రెసిడెన్సీ, 4/1, విద్యానగర్, గుంటూరు. (హామీదారులు).
బకాయిసొమ్ము: 31.03.2021 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.14,64,02,317.51/- (అక్షరాల పద్నాలుగు కోట్ల అరవై నాలుగు లక్షల రెండు వేల మూడు వందల పదిహేడు రూపాయలు మరియు యాభై ఒకటి పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: 06-07-1990 తేదీగల రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం.4729/1990 ప్రకారము శ్రీ కె.నాగేశ్వరరావు పేరునగల ఆస్తి. గుంటూరు, రాజేంద్రనగర్, 1వ లైను, కొమ్మినేని ఎస్టేట్ ప్రక్కన, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, డోర్ నెం.3-1-163, డి.నెం.17/బి నందు 952.00 చ॥గ॥ విస్తీర్ణముగల అర్బన్ రెసిడెన్షియల్ స్థలము మరియు భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: ఉత్తరం: బల్లేపల్లి లక్ష్మీఅనసూయకు చెందిన ఆస్తి; దక్షిణం: ఆర్.గంధర్వరాజుకి చెందిన ఆస్తి; తూర్పు: 40 అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: కాకర్ల పేరమ్మకు చెందిన ఆస్తి.

రిజర్వుధర : రూ.5,60,00,000/- బయానా: రూ.56,00,000/- బిడ్ పెంపుదల: రూ.5,60,000/-

2) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) M/s. పరమేశ్వర కాటన్ మిల్స్, యజమాని: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.6-214, వేలూరు రోడ్డు, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ (ఋణగ్రహీత & తనఖాదారు), 2) శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. 3) శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ (మరణించినారు), భర్త: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరఫున చట్టబద్ధవారసులు: శ్రీ కంభంపాటి రవిచంద్ర, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.F2, 1వ అంతస్తు, కృష్ణ రెసిడెన్సీ, 4/1, విద్యానగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరఫున చట్టబద్ధవారసులు: శ్రీ కె.జవహర్‌బాబు, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. శ్రీమతి కంభంపాటి సుబ్బాయమ్మ తరఫున చట్టబద్ధవారసులు: శ్రీమతి యస్.బిందు, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, డి.నెం.17/బి, డోర్ నెం.3-1-163, గొట్టిపాటి కళ్యాణమండపం ఎదురు, 1వ లైను, రాజేంద్రనగర్, గుంటూరు. 4) శ్రీ కంభంపాటి రవిచంద్ర, తండ్రి: శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.F2, 1వ అంతస్తు, కృష్ణ రెసిడెన్సీ, 4/1, విద్యానగర్, గుంటూరు. (హామీదారులు).
బకాయిసొమ్ము: 31.03.2021 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.10,99,09,852.25/- (అక్షరాల పది కోట్ల తొంభైతొమ్మిది లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల యాభై రెండు రూపాయలు మరియు ఇరవై ఐదు పైసలు మాత్రమే) + 01.04.2021 తేదీనుండి తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: 1) 02-07-1973 తేదీగల రిజిష్టర్డ్ దస్తావేజు నెం.2086/1973 ప్రకారము ఆస్తి. గుంటూరు, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము, వేలూరు రోడ్డు, డోర్ నెం.6-214, డి.నెం. 179/C/B-35-42 నందు సెమి అర్బన్ ఇండస్ట్రియల్ సంస్థ స్థలము మరియు 23387 చ॥అ॥ మొత్తం ప్లింత్ ఏరియాలో నిర్మించిన ఫ్యాక్టరీ భవనమునకు సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: యస్.కె.పెద భాజా మరియు ఇతరుల యొక్క ఆస్తి; దక్షిణం: సర్కారు డొంక; పడమర: సాదినేని చంద్రయ్యకు చెందిన ఆస్తి; ఉత్తరం: వడ్లమూడి రామయ్యకు చెందిన ఆస్తి.

రిజర్వుధర : రూ.4,86,00,000/- బయానా: రూ.48,60,000/- బిడ్ పెంపుదల: రూ.4,86,000/-

2) గుంటూరు, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము, వేలూరు రోడ్డు, డోర్ నెం.6-214, డి.నెం. 179/C/B-35-42 నందు తనఖాపుంచిన ప్లాంట్ & జిన్నింగ్ మిల్ అందులో అమర్చిన మెషినరీకి సంబంధించిన యావత్తు.

రిజర్వుధర : రూ.89,00,000/- బయానా: రూ.8,90,000/- బిడ్ పెంపుదల: రూ.89,000/-

3) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) M/s. భారత్ ఇంజినీరింగ్ వర్క్స్, హేమచంద్ కాటన్ ఎస్టేట్స్, యన్‌హెచ్-5, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522007. 2) శ్రీ దావల హోలీ భారత్, తండ్రి: పీటర్ చంద్రశేఖర్ గాంధీ, ఫ్లాట్ నెం.403, మోహన్ రెసిడెన్సీ, శ్యామలానగర్, 2వ లైను, గుంటూరు. 3) శ్రీ కోటేటి రాజశేఖర్‌బాబు, తండ్రి: లుక్కయ్య, డి.నెం.11-6-1/83, నవోదయ కాలనీ, నరసరావుపేట, నరసరావుపేట (జిల్లా).
బకాయిసొమ్ము: 30.09.2023 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,14,21,538/- (అక్షరాల ఒక కోటి పద్నాలుగు లక్షల ఇరవై ఒక్క వేల ఐదు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: 1) 29-01-2015 తేదీగల రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం.760/2015 ప్రకారము ఆస్తి. గుంటూరు సిటీ, న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గోరంట్ల గ్రామము, డి.నెం.194 నందు జనచైతన్య లేఅవుట్ ఫ్లాట్ సాయి అజయ్II లో 240 చ॥గ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.277 ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.278 లోని స్థలము; పడమర: ఫ్లాట్ నెం.276 లోని స్థలము; ఉత్తరం: 40 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ఫ్లాట్ నెం.274 లోని స్థలము.

రిజర్వుధర : రూ.14,40,000/- బయానా: రూ.1,44,000/- బిడ్ పెంపుదల: రూ.14,500/-

4) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) M/s. శ్రీ షిర్డీ సాయి ట్రేడర్స్, యజమాని: శ్రీమతి చల్లా శ్రీలక్ష్మి, భర్త: మల్లిఖార్జునరావు, C/o.మెస్సర్స్ శివసాయి జిన్నింగ్ మిల్, డి.నెం.24-37-30-1, శ్రీనివాస వేబ్రిడ్జి ప్రక్కన, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. 2) శ్రీమతి చల్లా శ్రీలక్ష్మి (యజమాని), భర్త: మల్లిఖార్జునరావు, డి.నెం.7-17-92, 4వ లైను, శ్రీనగర్, అమరావతి రోడ్డు, గుంటూరు-522002. 3) శ్రీ బోయపాటి వెంకటరావు, భర్త: సుబ్బయ్య, డి.నెం.20-18-217, 9వ లైను, ఓ.యస్.నగర్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. 4) శ్రీమతి యేసునగంటి పద్మ, భర్త: నాగయ్య, డి.నెం.20-18-209, 9వ లైను, ఓ.యస్.నగర్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003. 5) శ్రీమతి చల్లా మల్లిఖార్జునరావు, తండ్రి: నరసింహారావు, డి.నెం.7-17-92, 4వ లైను, శ్రీనగర్, అమరావతి రోడ్డు, గుంటూరు-522002. 6) శ్రీ గుజె నాగేశ్వరరావు, తండ్రి: పెద్దన్న, డి.నెం.24-20-86, 11వ లైను, వర్కర్ కాలనీ, ఓ.యస్.నగర్ ప్రక్కన, ఏటుకూరు రోడ్డు, గుంటూరు-522003.
బకాయిసొమ్ము: 31.10.2023 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.2,85,05,071/- (అక్షరాల రెండు కోట్ల ఎనభైఐదు లక్షల ఐదు వేల డెబ్బై ఒకటి రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారము తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: శ్రీ బోయపాటి వెంకటరావు, భర్త: సుబ్బయ్యకు చెందిన ఆస్తి. గుంటూరు-522003, కెవిఆర్ ఎస్టేట్ దగ్గర, వీరాంజనేయ వేబ్రిడ్జి, బొంతపాడు రోడ్డు, అర్.అగ్రహారం, పట్టా నెం.1053, బ్లాక్ నెం.9, డి.నెం.79 నందు 1673 చ॥గ॥ విస్తీర్ణముగల అర్బన్ ఖాళీ రెసిడెన్షియల్ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: 20 అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: 20 అ॥ వెడల్పుగల రోడ్డు; ఉత్తరం: యస్.సత్యనారాయణ, ఏవియస్ స్వామి మరియు ఇతరుల యొక్క ఆస్తి; దక్షిణం: పి.మధుబాబుకు చెందిన ఆస్తి.

రిజర్వుధర : రూ.1,79,18,000/- బయానా: రూ.17,91,800/- బిడ్ పెంపుదల: రూ.1,80,000/-

5) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) మెస్సర్స్ రాయల్ ఎంటర్‌ప్రైజెస్, యజమాని: కంచెర్ల వెంకట నాగ రామారావు, ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, శ్రీ గ్రీష్మ నివాస్, మెయిన్‌రోడ్డు, చైతన్యపురి, గుంటూరు-522006 (ఋణగ్రహీత). 2) శ్రీ కంచెర్ల వెంకట నాగ రామారావు (తనఖాదారు), ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, శ్రీ గ్రీష్మ నివాస్, మెయిన్‌రోడ్డు, చైతన్యపురి, గుంటూరు-522006 మరియు ఫ్లాట్ నెం.203, 2వ అంతస్తు, శ్రీ లక్ష్మీనివాస్, సాయిబాబా టెంపుల్ దగ్గర, 4వ లైను, శ్రీలక్ష్మీనగర్, గోరంట్ల, గుంటూరు-522034. 3) శ్రీమతి శ్యామల (హామీదారు), ఫ్లాట్ నెం.501, 4వ అంతస్తు, శ్రీ గ్రీష్మ నివాస్, మెయిన్‌రోడ్డు, చైతన్యపురి, గుంటూరు-522006 మరియు ఫ్లాట్ నెం.203, 2వ అంతస్తు, శ్రీ లక్ష్మీనివాస్, సాయిబాబా టెంపుల్ దగ్గర, 4వ లైను, శ్రీలక్ష్మీనగర్, గోరంట్ల, గుంటూరు-522034.
బకాయిసొమ్ము: 31-03-2021 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.45,31,803.51/- (అక్షరాల నలభైఐదు లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల మూడు రూపాయలు మరియు యాభై ఒకటి పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: గోరంట్ల, శ్రీ లక్ష్మీనగర్, 4వ లైను, సాయిబాబా టెంపుల్ దగ్గర, డి.నెం.78, ఫ్లాట్ నెం. 43 & 44 నందు శ్రీ లక్ష్మీ నివాస్, రెండవ అంతస్తులో 1175 చ॥అ॥ విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ 2 BHK రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.203 కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: ఓపెన్ ఏరియా; దక్షిణం: ఓపెన్ ఏరియా; పడమర: ఉమ్మడి మెట్లు & ఉమ్మడి వరండా; ఉత్తరం: ఓపెన్ ఏరియా.

రిజర్వుధర : రూ.27,27,000/- బయానా: రూ.2,72,700/- బిడ్ పెంపుదల: రూ.27,270/-

6) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): మెస్సర్స్ సిద్దిఖ్ ఐరన్ ఎంటర్‌ప్రైజెస్, యజమాని: శ్రీ షేక్ సిద్దిఖ్, షాప్ నెం.25-ఎ, బీఆర్ స్టేడియం, గాలిబ్ మార్కెట్, పొన్నూరు రోడ్డు, గుంటూరు-522001. శ్రీ షేక్ సిద్దిఖ్, తండ్రి: యస్‌కె.సైదా, డి.నెం.17-12-293/1, గొలుసు కొండలరావు నగర్, 5వ లైను, గుంటూరు-522002. శ్రీ షేక్ జులేఖ, భర్త: సిద్దిఖ్, డి.నెం.17-12-293/1, గొలుసు కొండలరావు నగర్, 5వ లైను, గుంటూరు-522002. శ్రీ షేక్ అక్బర్, తండ్రి: షేక్ సలీమ్, డి.నెం.18-13-40, సయ్యద్‌ఖాన్ స్ట్రీట్, చిన్న బజారు, గుంటూరు-522001.
బకాయిసొమ్ము: 09-04-2021 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.30,27,117.88/- (అక్షరాల ముప్పై లక్షల ఇరవై ఏడు వేల నూట పదిహేడు రూపాయలు మరియు ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, అగతవరప్పాడు గ్రామము, అగతవరప్పాడు, డి.నెం.121, 122/ఎ1 మరియు 128 నందు శ్రీ షేక్ సిద్దిఖ్ (రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.8378/2014, తేది.23-03-2014)కి చెందిన 266²/₉ చ॥గ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.193 ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. స్థలమునకు హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పుగల రోడ్డు; పడమర: ఫ్లాట్ నెం.178 లోని స్థలము; ఉత్తరం: ఫ్లాట్ నెం.192 లోని స్థలము; ఉత్తరం: 33 అ॥ వెడల్పుగల రోడ్డు.

రిజర్వుధర : రూ.34,66,000/- బయానా: రూ.3,46,600/- బిడ్ పెంపుదల: రూ.34,660/-

7) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) మెస్సర్స్ స్నేహ ఆగ్రో ఇండస్ట్రీస్, యజమాని: శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జున్ రెడ్డి, తండ్రి: శివరామిరెడ్డి, డి.నెం.11-10, చల్లావారిపాలెం గ్రామము, అంకిరెడ్డిపాలెం యొక్క మారుమూల, గుంటూరు జిల్లా. 2) శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జున్ రెడ్డి, తండ్రి: శివరామిరెడ్డి, డి.నెం.11-10, చల్లావారిపాలెం గ్రామము, అంకిరెడ్డిపాలెం యొక్క మారుమూల, గుంటూరు జిల్లా. 3) శ్రీ శిరసాని వీరరాఘవయ్య, తండ్రి: రఘురామయ్య, డి.నెం.10-78, చల్లావారిపాలెం గ్రామము, అంకిరెడ్డిపాలెం యొక్క మారుమూల, గుంటూరు జిల్లా.
బకాయిసొమ్ము: 31-10-2017 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.51,22,071/- (అక్షరాల యాభై ఒక్క లక్షల ఇరవై రెండు వేల డెబ్బై ఒకటి రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: ఆస్తి-1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, పొత్తూరు గ్రామము, ఓబులనాయుడుపాలెం గ్రామపంచాయతీ, డి.నెం. 509/2 నందు శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జున్ రెడ్డి (విక్రయ దస్తావేజు నెం.8934/2015, తేది.29-10-2015)కి చెందిన 450 చ॥గ॥ (య॥ 3.07 సెంట్లు విస్తీర్ణములో) విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.26, 27, 28 రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. స్థలమునకు హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ఫ్లాట్ నెం.29 లోని స్థలము; పడమర: ఫ్లాట్ నెం.15, 16, 17 లోని స్థలము; ఉత్తరం: ఫ్లాట్ నెం.25 లోని స్థలము.

రిజర్వుధర : రూ.13,50,000/- బయానా: రూ.1,35,000/- బిడ్ పెంపుదల: రూ.13,500/-

ఆస్తి-2: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, పొత్తూరు గ్రామము, ఓబులనాయుడుపాలెం గ్రామపంచాయతీ, డి.నెం. 509/2 నందు శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జున్ రెడ్డి (విక్రయ దస్తావేజు నెం.8935/2015, తేది.29-10-2015)కి చెందిన 450 చ॥గ॥ (య॥ 3.07 సెంట్లు విస్తీర్ణములో) విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.23, 24, 25 రెసిడెన్షియల్ ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. స్థలమునకు హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ఫ్లాట్ నెం.26 లోని స్థలము; పడమర: ఫ్లాట్ నెం.18, 19, 20 లోని స్థలము; ఉత్తరం: ఫ్లాట్ నెం.22 లోని స్థలము.

రిజర్వుధర : రూ.13,50,000/- బయానా: రూ.1,35,000/- బిడ్ పెంపుదల: రూ.13,500/-

8) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) శ్రీ వెంకట సత్యదేవ కాటన్ మిల్స్, యజమాని: శ్రీ దోరడ్ల సురేష్, తండ్రి: రంగనాయకులు, డి.నెం.7-10, కోయవారిపాలెం పోస్ట్, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా-522019. (ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత). 2) శ్రీ దోరడ్ల రంగనాయకులు, తండ్రి: శేషయ్య, డి.నెం.7-10, కోయవారిపాలెం పోస్ట్, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా-522019. 3) శ్రీ బి.అమరచంద్రా రెడ్డి, తండ్రి: కొండారెడ్డి, డి.నెం.3-1-300, 8వ లైను, కృష్ణనగర్, ఆర్‌టిఓ ఆఫీస్ ఎదురు, గుంటూరు-522006.
బకాయిసొమ్ము: 11-09-2019 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.98,95,466.73/- (అక్షరాల తొంభై ఎనిమిది లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయలు మరియు డెబ్బై మూడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, అడవితక్కెళ్ళపాడు గ్రామపంచాయతీ లిమిట్స్, పెద్దపలకలూరు గ్రామము, డి.నెం.266 నందు గీతాకృష్ణ రెసిడెన్సీ, మూడవ అంతస్తులో శ్రీ దోరడ్ల సురేష్ కి చెందిన 1190 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఫ్లాట్ నెం.ఎ-4 మరియు మొత్తం 1116 చ॥గ॥లలో 703.08 చ॥గ॥లలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 44 చ॥గ॥ స్థలముతో సహా యావదాస్తి. స్థలమునకు హద్దులు: తూర్పు: సిహెచ్.దమయంతి దేవి యొక్క ఆస్తి; దక్షిణం: 30 అ॥ వెడల్పుగల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; పడమర: కె.కమలకుమారి యొక్క ఆస్తి; ఉత్తరం: యస్.సుబ్బారావు మరియు యస్.రమేష్‌బాబు యొక్క ఆస్తి. ఫ్లాట్ కు హద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఖాళీ ప్రదేశము; దక్షిణం: ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.ఎ4కు మధ్యలోని శూన్యాకాశము; పడమర: ఉమ్మడి వరండా; ఉత్తరం: ఆకాశంవైపు ఖాళీఏరియా.

రిజర్వుధర : రూ.24,12,000/- బయానా: రూ.2,41,200/- బిడ్ పెంపుదల: రూ.24,120/-

9) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.5-678, జి.టి.రోడ్డు, యన్‌హెచ్-5, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. ఫోన్స్: 08647-259929, 253074 మొబైల్ నెం.9440445855, 9701311149 ఈమెయిల్: kasturicotton@gmail.com. 2) శ్రీ తూబాటి రామారావు, తండ్రి: శ్రీ తూబాటి చిన్నబ్బాయి, మేనేజింగ్ డైరెక్టర్, డోర్ నెం.5-678, జి.టి.రోడ్డు, యన్‌హెచ్-5, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. 3) శ్రీ తూబాటి చిన్నబ్బాయి, డైరెక్టర్, డోర్ నెం.5-678, జి.టి.రోడ్డు, యన్‌హెచ్-5, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619 (ఋణగ్రహీతలు). 4) శ్రీ తూబాటి రామారావు, తండ్రి: చిన్నబ్బాయి, మేనేజింగ్ డైరెక్టర్, డోర్ నెం.5-678, జి.టి.రోడ్డు, యన్‌హెచ్-5, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. 5) శ్రీ తూబాటి చిన్నబ్బాయి, డైరెక్టర్, డోర్ నెం.5-678, జి.టి.రోడ్డు, యన్‌హెచ్-5, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. 6) శ్రీమతి తూబాటి కస్తూరి, డోర్ నెం.5-678, జి.టి.రోడ్డు, యన్‌హెచ్-5, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. 7) శ్రీమతి కత్తు విజయలక్ష్మి, భర్త: కత్తు శ్రీనివాసరావు, డోర్ నెం.5-55, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. 8) శ్రీ ముప్పాళ్ళ కృష్ణారావు, డోర్ నెం.5-27-3, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. 9) శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి ఉరఫ్ చిన్నమ్మాయి, భర్త:కృష్ణారావు, డోర్ నెం.5-27-3, గణపవరం గ్రామము, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, పిన్-522619. (హామీదారులు).
బకాయిసొమ్ము: 30-03-2021 తేదీనాటికి చెల్లించవలసిన బకాయి రూ.16,76,57,218.69/- (అక్షరాల పదహారు కోట్ల డెబ్బై ఆరు లక్షల యాభై ఏడు వేల రెండు వందల పద్దెనిమిది రూపాయలు మరియు అరవై తొమ్మిది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఛార్జీలు.
ఆస్తుల యొక్క వివరములు: ఆస్తి-1: (ప్లాంట్ & మెషినరీ కలుపుకొని) మెస్సర్స్ కస్తూరి కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, గణపవరంకు చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము, వీర అసోసియేట్స్ స్పిన్నింగ్ మిల్ ప్రక్కన, యన్‌హెచ్-5 రోడ్డును ఆనుకొని, గణపవరం గ్రామము, సర్వే నెం.131 A/A, 131-A/B, 130/C, 132/7 నందు య॥ 2.77 సెంట్లు (0.10+0.99+1.68) లేదా 13406.80 చ॥గ॥ విస్తీర్ణముగల ఇండస్ట్రియల్ స్థలము ఆప్రూవ్డ్ ప్లాన్ ప్రకారము 12929.42 చ॥గ॥ (ఆమోదించిన ప్లాన్ ప్రకారము యన్‌హెచ్-5 రోడ్డు విస్తరణలో భాగంగా 726.53 చ॥గ॥ వదిలివేయబడినది, మిగిలిన 12202.89 చ॥గ॥ మాత్రమే వాల్యుయేషన్ కోసం పరిగణించబడుతుంది. అందులోని ఎసిసి షీట్ రూఫ్ కాటన్ జిన్నింగ్ & ప్రెస్సింగ్ మిల్, గోడౌన్స్ మరియు ఆర్‌సిసి రూఫ్ ఆఫీస్ భవనములు, స్టాఫ్ క్వార్టర్స్ మొ॥ వాటితో సహా యావదాస్తి. డి.నెం.131/A/A, 131 /A/B, 130/C లోని య॥ 0.99 సెంట్లకు హద్దులు: తూర్పు: చల్లగుండ్ల సుబ్బయ్యకు చెందిన ఆస్తి; పడమర: గ్రాండ్ ట్రంక్ రోడ్డు; ఉత్తరం: కమ్మ వెంకటరావు; దక్షిణం: మెస్సర్స్ వంశీ కాటన్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఆస్తి. డి.నెం.131/A/A, 131 /A/B, 130/C లోని య॥ 1.68 సెంట్లకు హద్దులు: తూర్పు: చల్లగుండ్ల సుబ్బయ్యకు చెందిన ఆస్తి మరియు డొంక; పడమర: గ్రాండ్ ట్రంక్ రోడ్డు; ఉత్తరం: కొత్త కోటేశ్వరరావు మరియు ఇతరులు; దక్షిణం: నాదెండ్ల వెంకటేశ్వరరావుకు చెందిన కంపెనీ ఉమ్మడి గోడ ఆస్తి. డి.నెం.132/7 లోని య॥ 0.10 సెంట్లకు హద్దులు: తూర్పు: తిమ్మాపురం డొంక; పడమర: మెస్సర్స్ వంశీ కాటన్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఆస్తి; ఉత్తరం: కుప్పం వీరయ్యకు అమ్మిన ఆస్తి; దక్షిణం: హద్దు లేదు.

రిజర్వుధర : రూ.5,18,59,000/- బయానా: రూ.51,85,900/- బిడ్ పెంపుదల: రూ.5,19,000/-

పైన ధరలు ప్లాంట్ మరియు మెషినరీతో కలుపుకొని

ఆస్తి-2: (29-08-1974 తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.4401/1974). శ్రీమతి తూబాటి కస్తూరి మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ తూబాటి రామారావు గారి అమ్మకు చెందిన ఆస్తి.గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము, హైస్కూల్ రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ దగ్గర, డి.నెం.182 నందు (అనుమతి ప్లాన్ లేకుండా నిర్మించబడింది, కాబట్టి వాల్యుయేషన్ ప్రయోజనం కోసం స్థలము విలువ మాత్రమే పరిగణించబడుతుంది) 14.50 సెంట్లు లేదా 701.80 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము మరియు అందలి ఆర్‌సిసి రూఫ్ పాత భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: బజారు-64½ లింకులు; పడమర: సర్కారు డొంక-65½ లింకులు; ఉత్తరం: జెట్టి నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి-226 లింకులు; దక్షిణం: చిపుకుల సూర్యనారాయణకు చెందిన ఆస్తి-224 లింకులు.

రిజర్వుధర : రూ.57,02,000/- బయానా: రూ.5,70,200/- బిడ్ పెంపుదల: రూ.58,000/-

ఆస్తి-3: (04-10-2000 తేదీగల విక్రయ దస్తావేజు నెం.3457/2000 & 24-12-2009 తేదీగల విక్రయ దస్తావేజు నెం.8557/2009). శ్రీమతి ముప్పాళ్ళ పద్మావతి ఉరఫ్ చిన్నమ్మాయి, భర్త:కృష్ణారావు గారికి చెందిన ఆస్తి. గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామము, హైస్కూల్ రోడ్డు, సమీప డోర్ నెం.5-9, యస్.నెం.217 నందు 278 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో నిర్మించిన జిఎఫ్/ఎఫ్ఎఫ్ (ప్రతిది 1390 చ॥అ॥ ప్లింత్ ఏరియా) కలిగిన రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: హైస్కూల్ రోడ్డు-50 లింకులు; పడమర: గల్లీ బజారు-46 లింకులు; ఉత్తరం: తూబాటి శివరామకృష్ణ యొక్క ఆస్తి-125 లింకులు; దక్షిణం: వలేటి శింగయ్య యొక్క ఆస్తి-145 లింకులు.

రిజర్వుధర : రూ.49,50,000/- బయానా: రూ.4,95,000/- బిడ్ పెంపుదల: రూ.50,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం మెయిల్ ఐడి: arb.vijayawada@unionbankofindia.bank లో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 21-12-2023
ప్రదేశము : విజయవాడ

సం/- అధీకృత అధికారి, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా